వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 08 జూలై 2024

## సౌమ్యనాథ స్వామి సన్నిధిలో అన్నమయ్య జిల్లా ఎస్పీ

నందలూరు,జులై 7,ప్రభాతవార్త:



నందలూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ శ్రీవల్లి సమేత సౌమ్యనాథ స్వామి ఆలయం నాకు ఆదివారం అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు రావడం జరిగింది. ఆయన రాక సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణ కుంభతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణారావు ఆలయం యొక్క విశిష్టను పూజారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు ఆయనను దుశ్యాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని మరియు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట డిఎస్పి చైతన్య,రాజంపేట టౌన్ సిఐ మద్దయ్య ఆచారి,రూరల్ సీఐ మంజునాథ రెడ్డి,నందలూరు ఎస్సై అబ్దుల్ జహీర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శన

పులివెందుల రూరల్, జూలై 7, ప్రభాతవార్త ః

పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. నందిఅవార్డు, జాదు కళారత్న, ఇంద్రజాల తేజం అవార్డు గ్రహీత, రాయలసీమ ప్రముఖ ఇంద్రజాల మాంత్రికుడు హరేరామ్ జాదూగర్‌చే ఇక్కడ ఇంద్రజాలం ప్రదర్శించారు. తెల్ల కాగితాలను డబ్బులుగా మార్చడం, కోడిగుడ్లు నోటిలో వేసుకుని చేతిలో నుండి తీయడం, తదితర ప్రదర్శనలు పిల్లలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



### అధికారులపై పెత్తనం చెలాయించే

# ప్రజాప్రతినిధులు ఎక్కడికెళ్లారు

- ఐదు సంవత్సరాలలో అభివృద్ధికి నోచుకోని సంబేపల్లె మండలం - మండలాన్ని కరవు మండలంగా ప్రకటించకపోయిన ఘనత గత పాలకులదే
- దొడ్డిదారిన ఎంపికైన ప్రజా ప్రతినిధులు ఎక్కడ - రవాణా యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

సంబేపల్లె, జులై 7, ప్రభాతవార్త:



పని లేకపోయినా పని కట్టుకొని వచ్చి అధికారులపై దుర్భాషలాడుతూ పెత్తనం చెలాయించే సంబేపల్లె మండల ప్రజా ప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాకుండా ఎక్కడికి వెళ్లారని రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సంబేపల్లెలో మండల పరిషత్ సభా కార్యాలయంలో జరిగే పరిషత్ సభా కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు తగినంత మంది హాజరు కాకపోవడంతో కోరం లేక వాయిదా పడింది. అనంతరం అన్ని శాఖల అధికారులతో పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 20 రోజుల్లో అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయా శాఖలకు సంబంధించిన సమాచారాన్ని నివేదికలను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత ఐదు సంవత్సరాలు కాలంలో సంబేపల్లె మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అన్నమయ్య జిల్లాలో 90% మండలాలను కరవు మండలాలుగా గత పాలకులు ప్రకటిస్తే సంబేపల్లె మండలాన్ని కరవు మండలంగా ప్రకటించకపోవడానికి కారణం గత పాలకులు, అధికారులదే అన్నారు. సంబేపల్లి మండలాన్ని కరవు మండలంగా ప్రకటించాలని పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి పాత్రికేయుల సమావేశాలు పెట్టి కలెక్టరుకు వినతిపత్రం అందించానన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛను రూ.3వేల నుంచి రూ.4వేలు పెంచుతూ ఏప్రిల్, మే, జూన్ మాసాలలోని అలవెన్సుతో పాటు జులై నెలలతో కలిపి రూ.7వేలు వృద్ధులకు, వితంతువులకు అందజేశామన్నారు. గత పాలకులు కక్ష సాధింపు చర్యలు, అక్రమ కేసులు పెట్టడం, అధికారులపై పెత్తనం చెలాయించడం వంటి సాంప్రదాయాలకు తమ ప్రభుత్వం స్వస్తి పలుకుతుందన్నారు. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం మండల అభివృద్ధిపై వారికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో దీనిని బట్టి అర్థం అవుతుందన్నారు. అక్రమ మార్గాన ఎన్నుకోబడిన జడ్పీటీసీ, ఎంపీటీసీలు మండల సమావేశానికి రాకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. ఇప్పటికైనా పార్టీలకతీతంగా ప్రజా ప్రతదినిధులు మారి సమావేశాలకు హాజరు కావాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎంతో గౌరవంతో అభిమానంతో నాకు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించారన్నారు. నా గెలుపు కోసం కృషి చేసిన సంబేపల్లె మండల ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. సంబేపల్లె మండలం అభివృద్ధి చేసి ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో నిర్మలకుమారి, అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

### శ్రీభద్రకాళీ సమేత వీరభద్ర స్వామిని

## దర్శించుకున్న నూతన జిల్లా కలెక్టర్

- అన్నమయ్య జిల్లా సుభిక్షంగా ఉండాలని అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని అమ్మవార్లకు వేడుకోలు



రాయచోటి, జులై 7, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్‌గా నియమించిన శ్రీధర్ చామకూరి ఆదివారం ఉదయం రాయచోటిలో శ్రీభద్రకాళీ సమేత వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు వేద మంత్రోచ్చారణలతో జిల్లా కలెక్టర్‌ను ఆలయంలోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీ వీరభద్రస్వామిని, భద్రకాళీ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో కలెక్టర్ ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అన్నమయ్య జిల్లా సుభిక్షంగా ఉండాలని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నారు. అనంతరం అర్చకులు కలెక్టరుకు తీర్థ ప్రసాదాలు అందించి వేదాసీర్వచనం చేశారు. జిల్లా దేవాదాయశాఖ అధికారి విశ్వనాథ్ ఆలయ విశిష్టత గురించి కలెక్టరుకు వివరించారు. అనంతరం నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడానికి కలెక్టరేట్‌కు బయలుదేరి వెళ్లి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డీవీ రమణారెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి

## ఎంతవరకైనా పోరాడుతా



పులివెందుల, జూలై 7, ప్రభాతవార్త ః

ప్రజలు, కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ఎంత వరకైనా పోరాడుతానని, కార్యకర్తల సంక్షేమమే నా లక్ష్యమని, మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే, ఎవరూ అధైర్యపడొద్దని వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పట్టణంలోని తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, ప్రజలు ఆయనను కలిసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలీసు అధికారులు గట్టి భద్రతా ఏర్పాట్లు నిర్వహించారు. ప్రతి కార్యకర్తను జగన్‌మోహన్‌రెడ్డి ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు ఆయన దృష్టికి తీసుకువెళ్లిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనను కలిశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు ప్రజలు బారులు తీరారు. మళ్లీ 2029లో మన ప్రభుత్వమే వస్తుందని, ఎవరూ అధైర్యపడవద్దని, కార్యకర్తలకు ఏమి ఇబ్బంది వచ్చినా అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలి

■ నూతన ఇసుక పంపిణీ విధానంపై జిల్లా కలెక్టర్ శివశంకర్ సమీక్ష ■ అక్రమ తవ్వకాలు, రవాణా జరగకుండా పటిష్ట నిఘా ■ కంట్రోల్ రూం నెం. 08562-246344

కడప, జూలై 7, ప్రభాతవార్త





ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన ఉచిత ఇసుక విధానాన్ని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాల్లో జెసి గణేష్‌కుమార్‌తో కలిసి తన అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ నిల్వ కేంద్రాల్లో ఉన్న స్టాక్ యార్డు నుండి ఇసుకను అందజేయాల్సి ఉంటుందన్నారు. ఎటువంటి ఆదాయం తీసుకోకుండా నిర్వహణ ఖర్చులు, సీనరేజ్ మాత్రమే వసూలు చేసి వినియోగదారులకు అందజేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. నూతన ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీను ఏర్పాటు చేసిందని, అందులో చైర్మన్‌గా కలెక్టర్, కాగా ఎస్పీ, జెసి, ఆర్డీఓలు జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి, డిపిఒ, డిటిసి తదితరులు సభ్యులుగా ఉండగా జిల్లా గనులు, భూగర్భ వనరుల శాఖ డిడి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 11స్టాక్‌యార్డులలో సిద్దంగా ఉన్న ఇసుకను, ఆయా నిల్వ కేంద్రాల నుండి కొండాపురం, మండలంలోని వెంకటాపురం, పి అనంతపురం నుండి టన్నుకు రూ.340లు, కమలాపురం టన్నుకు రూ.341లు, సిద్దవటం మండలంలోని జ్యోతి టన్నుకు రూ.340లు, బద్వేలు టన్నుకు రూ.468లు, పోరుమామిళ్ల టన్నుకు రూ.587లు, పెండ్లిమర్రి మండలంలో పడగాలపల్లి, కొత్తూరులలో టన్నుకు రూ.340లు, వివిఎన్‌పల్లె మండలంలోని ఎర్రబల్లి టన్నుకు రూ.340లు పులివెందుల టన్నుకు రూ.468లు, మైదుకూరు టన్నుకు రూ.400ల చొప్పున వినియోగదారులు రవాణా చార్జీల కింద చెల్లించాలన్నారు. ఈ రుసుం కూడా జిల్లా కలెక్టర్, జిల్లా గనులశాఖ అధికారి పేరిట సంయుక్తంగా తెరిచిన బ్యాంకు ఖాతా నంబర్ ఎస్‌బిఐ 43131042192, ఐఎఫ్ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్0011122 (కలెక్టరేట్ ట్రెజరీ బ్రాంచ్)కు చెల్లించాలన్నారు. ఇసుక కావలసిన ప్రతి ఒక్కరూ తమ ఆధార్ నెంబరుతో బుక్ చేసుకోవాలన్నారు. ప్రతి స్టాక్ పాయింట్‌కు రెవెన్యూ, పోలీస్, భూగర్భగనుల శాఖ అధికారులు ఇన్‌చార్జిలుగా వ్యవహరించాలన్నారు. వీరి ఆధ్వర్యంలో మండల స్థాయి కమిటీలు పనిచేయాలన్నారు.

అలాగే ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు మండల స్థాయిలో కమిటీలను జిల్లా కలెక్టర్ నియమించారు. ఇందులో తహసీల్దార్, ఎంపిడిఓ, స్టేషన్‌హౌస్ ఆఫీసరు, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్, ఇరిగేషన్ ఏఈ, గ్రామీణ నీటి పారుదలశాఖ ఏఈలను నియమించామని, వీరి ఆధ్వర్యంలో రోజుకు 8 గంటల షిఫ్ట్ విధానంలో 24 గంటలు సూపర్‌వైజర్లు స్టాక్ పాయింట్ వద్ద విధులను నిర్వహించాలన్నారు.

పారదర్శకంగా పంపిణీ చేసేందుకు ప్రతి స్టాక్ ప్లాయింగ్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, 24 గంటలపాటు పోలీస్ సెక్యూరిటి ఉండాలన్నారు. ప్రతి స్టాక్ యార్డ్ / స్టాక్ పాయింట్ వద్ద జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఓల కార్యాలయాల వద్ద రవాణా ఖర్చులకు సంబంధించిన ధరల పట్టిక, ఇసుక పొందే విధానంపై బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి స్టాకన పాయింట్‌కు వెళ్లేందుకు ఒకే ఎంట్రీ, బయటకు వచ్చేందుకు ఒకే ఎంట్రి ఏర్పాటు చేయుట, ఇసుక లోడింగ్‌కు సంబంధించి డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో మండల సమాఖ్యకు ఇవ్వాలని ఇందుకు సంబంధించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఎ పిడి ఆనంద్‌నాయక్‌ను ఆదేశించారు.

**జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు ః** ఇసుక పంపిణీను పారదర్శకంగా నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నెం. 08562-246344 ఏర్పాటు చేశామన్నారు. వినియోగదారులకు ఏమైనా అసౌకర్యం కలిగితే కంట్రోల్ రూమ్ నెంబరుకు ఫోన్ చేయవచ్చునన్నారు. నిర్దేశించిన నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సందీప్‌రెడ్డి, అదనపు ఎస్పీ సుధాకర్, ఏఎస్పీ వెంకటరమణ, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, గనులు, భూగర్భశశఖ ఇన్‌చార్జి డిడి రవిప్రసాద్, టిడిసి మీరా ప్రసాద్, హౌసింగ్ పిడి కృష్ణయ్య, జడ్పీ సిఇఓ సుధాకర్‌రెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రెడ్డి, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం మహిళ పోరాటం

బద్వేలు, జూలై 7 ప్రభాతవార్త :



పట్టణంలోని కోటవీధికి చెందిన కళ్యాణ్ అనే వ్యక్తితో అబ్బురాతివీధికి చెందిన లక్ష్మి ప్రసన్న 17 సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. కొద్దిరోజులు అన్యోన్యంగా ఉన్న భార్యభర్తలు ఇద్దరు సంతానం కలిగిన తర్వాత మనస్పర్థలు ఏర్పడ్డాయి. లక్ష్మి ప్రసన్న దూరంగా ఉండడంతో ఇరువురి మధ్య సఖ్యత లేక విడిపోయే పరిస్థితి ఏర్పడింది. గత కొన్ని సంవత్సరాలుగా లక్ష్మిప్రసన్నను ఇంట్లోకి రానివ్వలేదని పోరాటం చేస్తూ జీవనాధారం కోసం కడపలో పిల్లలతో జీవిస్తోంది. అయితే భర్త కళ్యాణ్‌లో మార్పు రాకపోవడంతో పిల్లలు పెద్దవారు కావడంతో వారి భవిష్యత్తు ఇబ్బంది అవుతుందని గుర్తించి ఆదివారం భర్త ఇంటి ముందు లక్ష్మిప్రసన్న పోరాటం చేసింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని న్యాయం చేస్తామని స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సీఐ యుగంధర్ ప్రసన్నకు తెలిపినప్పటికీ ఆమె ఇంటి ముందు నుంచి కదలలేదు. భర్త కళ్యాణ్ మాత్రం ప్రసన్న కోర్టుకు వెళ్లడంతో కేసులు పెట్టానని వాటిలో 9 కేసులు కొట్టి వేయగా ఒక్క కేసు ఉందని అది కూడా త్వరలో ముగుస్తుందనే ఉద్దేశ్యంతో ధర్నా చేస్తోందని తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోద చేసేందుకు సిద్దమయ్యారు.

# పెట్రోలు బంకు చుట్టూ రాజకీయం

:ప్రారంభించేందుకు వైసీపీ నాయకులు సిద్ధం : అడ్డుకున్న టీడీపీ : మంత్రి చేత ప్రారంభించాలన్న కమిషనర్ : ప్రారంభంపై టీడీపీ నాయకుల ఆగ్రహం

బద్వేలు, జూలై 7 ప్రభాతవార్త :



పట్టణంలోని మైదుకూరు రోడ్డు గుంతపల్లె పంచాయతీ కార్యాలయం స్థలంలో మున్సిపాలిటీ పాలకవర్గం పెట్రోలుబంక్‌ను ఏర్పాటు చేసి మున్సిపాలిటీ ఆదాయం పెంచేందుకు సిద్దం చేశారు. మున్సిపాలిటీ పాలకవర్గం వైసీపీకి చెందడంతో ఈ మధ్యకాలంలో పెట్రోలుబంక్ పూర్తి కావడంతో ప్రారంభించాలని వైసీపీ నాయకులు సిద్ధమయ్యారు. ఇది తెలుసుకున్న టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారంలో ఉండేది టీడీపీ అని వైసీపీవారి చేత ఎలా ప్రారంభిస్తారని అడ్డుకోవడంతో పెట్రోలు బంక్ ప్రారంభం వాయిదా పడింది. మున్సిపాలిటీ ఆదాయం పెంచేందుకు హిందుస్తాన్ పెట్రోలియం కార్పోరేషన్‌తో ఒప్పందం చేసుకుని లీజుకు ఇవ్వడంతోపాటు వచ్చే ఆదాయంలో కమిషన్ ప్రకారం మున్సిపాలిటీకి దక్కేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే నిర్మాణం చేపట్టేందుకు కృషి చేసింది వైసీపీ పాలకవర్గం కావడంతో తమకే హక్కు ఉంటుందని భావించి వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేల చేత ప్రారంభించలని నిర్ణయించారు. కడప జిల్లాలో వైసీపీకి చెందిన కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఇరువురే గెలు పొందడంతో బద్వేలులో పాలకవర్గం కూడా వైసీపీ కావడంతో హుటాహుటీన ప్రారంభించాలని పాలకవర్గం నిర్ణయించినప్పటికీ ఇది తెలుసుకున్న టీడీపీ ముఖ్య నేతలు కమిషనర్ చేత వాయిదా వేయించారు. మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖామంత్రి నారాయణ చేత ప్రారంబించేలా చర్యలు తీసుకోవాలని ఒక వారం వాయిదా వేయాలని కమిషనర్‌కు టీడీపీ నేతలు ఆదేశాలు జారీ చేయించారు. దీంతో ప్రారంబానికి సిద్దమైన పెట్రోల్ బంక్ రాజకీయ కారణాల చేత అర్థాంతరంగా ఆగిపోయింది. మంత్రి వచ్చేంతవరకు ప్రారంభించేది లేదని వారి చేతుల మీదుగనే పెట్రోల్ బంక్ ప్రారంబించాలని అంతవరకు వాటి జోలికి వెళ్లవద్దనిత తెలిపారు. కమిషనర్ ఇరు పార్టీ నేతలకు సర్దిచెప్పలేక అయోమయంలో పడ్డారు. ఇటుచూస్తే పాలకవర్గంలో కమిషనర్ విధులు నిర్వహిస్తున్నారు. అటుచూస్తే అధికారంలో ఉన్న ప్రభుత్వం స్థానిక టీడీపీ నేతలతో దిక్కుతోచక మంత్రి వచ్చేంతవరకువ వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. అయితే బద్వేలులో ఇలాంటి సంఘటనలు అనేకం జరిగే అవకాశాలు లేకపోలేదు. బద్వేలుఎమ్మెల్యేగా వైసీపీకి చెందిన డాక్టర్ సుధ ఉండడం అదికారంలో టీడీపీ ఉండడంతో ప్రతి ఒక్కరికీ ఇలాగే వాయిదాలు పడాతాయా, ఉదాహరణకు పెట్రోలు బంక్ కారణమని పలవురు పేర్కొంటున్నారు. ఏదేమైనా బద్వేలులో రాజకీయం రసవత్తంగా సాగే అవకాశాలు లేకపోలేదు ఇప్పటికే తేదేపా నాయకులు ఒక అడుగు ముందుకేసీ రేషన్ షాపులపై దృష్టిపెట్టారు. డీలర్లు రాజీనామా చేయాలని వారికి హుకుం జారీ చేస్తున్నారు. కొంతమంది రాజీనామా చేసినప్పటికీ మరికొంతమంది చేయకపోవడంతో ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఏదేమైనా టీడీపీ తన మార్కును నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోంది.

## ఆషాడమాసంలో కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

బద్వేలు అర్బన్ , జూలై 7 ప్రభాతవార్త :

పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ఆషాఢమాసం ప్రారంభం నుంచి ప్రతిరోజూ అమ్మవారికి ఆలయ పూజారి ప్రదీప్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామునుంచే కనకదుర్గమ్మ అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను నిర్వహించారు. పలువురు భక్తులు భక్తి, శ్రద్ధలతో ఆషాఢమాస పూజలు నిర్వహించుకుని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం లలిత సహస్ర నామ పారాయణం, శతదీపాలంకరణ సేవతో పాటు పలు రకాల విశేష పూజలను నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటి సభ్యులు పబ్బతి చంద్రశేఖర్, సుబ్బరాజా, అశోక్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, నాగభూషణంలతో పాటు పలువురు కమిటి సభ్యులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆగస్టు 4వ తేది వరకు కనకదుర్గమ్మ ఆలయంలో ఆషాఢమాస ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపకు పాత్రులు కావాలన్నారు.

# ప్రజా ఆశయం కోసం నిరంతరం శ్రమిస్తా

రైల్వేకోడూరు, జులై 7, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గం ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తానని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అన్నారు. ఆదివారం రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురం పంచాయతీ గంగరాజు పురంలో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక గంగమ్మ పూజలలో యువ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజ.కవర్గంలోని ప్రజా ఆశయం కోసం నిరంతరం శ్రమిస్తానని తన రాజకీయ గురువు ముక్క రూపానందరెడ్డి ఆశీస్సులతో నిరంతరం నియోజకవర్గాన్ని అన్ని కోణాలలో అభివృద్ధి చేసి తన వంతు సహకారాన్ని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తారని అన్నారు. ఇప్పటికే తమ రాజకీయ గురువు రూపానందరెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తారని అన్నారు. ఐదు మండలాల్లో స్థానిక సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి మెరుగైన పరిపాలనకు శ్రీకారం చుట్టునున్నట్టు అరవ శ్రీధర్ అన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యల పట్ల స్పందన చేపట్టి ప్రతి చిన్న విషయాన్ని చర్చించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును తప్పక అన్ని కోణాల్లో అన్నారు. గత ప్రభుత్వం ఊరికే ఉత్తిత్తి మాటలతో జీవోలు చూపించి అభివృద్ధిని తుంగలో తొక్కారని, తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రైల్వేకోడూరు నియోజకవరాన్ని రంగాలలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన ప్రజలకు ఎంతో సుభిక్షంగా ఉన్నదని అదే విధానాన్ని రైల్వేకోడూరు నియోజకవర్గంలో రూపానందరెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని ఐదు మండలాలలో అభివృద్ధిని పరుగులు తీసేలా నిరంతరం శ్రమిస్తానని అన్నారు. మాటలతో కల్ల బొల్లి మాటలతో కాలయాపన చేసే రోజులు కావని అభివృద్దే



ల్యంగా పనిచేసి ప్రజా మన్నులను పొందనున్నట్లు అరవ శ్రీధర్ అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న త్రాగునీరు సాగునీరు వీధి రోడ్లు తో పాటు పలు మౌలిక వసతులను త్వరలోనే ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు.

## వ్యవసాయ అధికారులు నిక్కచ్చిగా తనిఖీలు చేపట్టండి

రైల్వేకోడూరు, జులై 7, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు పట్టణంలో శనివారం జరిగిన ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారులు మెరుపు దాడులు సక్రమంగా జరగలేదని మండలములోని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ముఖ్యంగా నాసి రకపు ఎరువులు క్రిమిసంహారక మందులు పూర్తిస్థాయిలో నాసికరంగా ఉన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. కేవలం తూ తూ మంత్రంగా జరక్కుండా పూర్తి స్థాయిలో నిజాయితీగా ఎరువు దుకాణాలను, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేయాలని కోరుతున్నారు. ఇటీవల రైల్వేకోడూరు పట్టణంలో ఒక ఎరువుల దుకాణం బొప్పాయి విత్తనాలు పూర్తిస్థాయిలో మేల్ విత్తనాలు ఇవ్వడంతో ఉప్పరపల్లికి చెందిన ఒక రైతు బొప్పాయ పంటను చూసి పూర్తిగా నివ్వెర పోయాడు. ఏమని విచారణ చేపట్టగా ఆ విత్తనాలు మేల్ విత్తనాలని తెలియడంతో రైతు దిక్కు తోచని స్థితిలో అప్పులు చేసి రైతు కృంగిపోయాడని ఆలస్యంగా తెలిసింది. ఇదేవిధంగా కోడూరు పట్టణంలో ఉన్న ఎరువుల దుకాణాలు పూర్తిస్థాయిలో నాసిరకంగా నకిలీగా చలామణి అవుతున్నాయని రైల్వేకోడూరు మండలంలోని వ్యవసాయ రైతుల పూర్తిస్థాయిలో నష్టపోతున్నారని కూడా ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది ఎరువుల దుకాణాల యజమానులు దాదాపు మారుమూల ప్రాంతాలలో స్టాకు పెట్టుకుని అవసరమున్న చోటనే గుర్తింపు కలిగిన విత్తనాలను ఉంచుకొని మిగితా వేరే గోడములలో స్టాక్ ఉంచుకొని వ్యాపారాలను రహస్యంగా చేపడుతున్నారు. ఇప్పటికైనా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు చొరవ చూపి నకిలీ ఎరువులు అంగళ్లపై దృష్టి సారించాలని రైతులు కోరుకుంటున్నారు.

## కౌన్సిలరు కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ జగన్

పులివెందుల, జూలై 7, ప్రభాతవార్త :

పులివెందుల పట్టణంలోని రాజారెడ్డి కాలనీకి చెందిన 29వ వార్డు కౌన్సిలరు గండికోట రాజేశ్వరి చెల్లెలు లీలావతి సుదర్శన్‌ల కుమార్తె చెరివి వారంరోజుల క్రితం పాముకాటుకు గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందింది. పులివెందులలోని క్యాంప్ కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ విషయం తెలియడంతో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి రాజారెడ్డి కాలనీలో ఉన్న మృతురాలు ఇంటికి వెళ్లి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**– సుబ్బారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జగన్ :** లింగాల మండలంలోని పెద్దకుడాల గ్రామంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, మండల మాజీ అధ్యక్షుడు పెద్దమల్లు సుబ్బారెడ్డి సతీమణి లక్ష్మినరసమ్మ జూన్ 4వ తేదీన మృతిచెందారు. ఆదివారం ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలతో కలిసి పెద్దకుడాల గ్రామంలోని సుబ్బారెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద వైశ్యులకు వాసవి, వనితాక్లబ్ చేయూత అభినందనీయం

బద్వేలు అర్బన్ , జూలై 7 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు వాసవిక్లబ్ ద్వారా దాతల సహాయంతో కొంత మందికి ఉచితంగా నిత్యావసర సరుకులను అందజేయడం సంతోషకరమని ఆర్యవైశ్యవర్తకసంఘం అధ్యక్షులు కేవి. సుబ్బారావు, సెక్రటరీ నాగరాజ అన్నారు. వాసవిక్లబ్ అధ్యక్షులు మేధాహల్ భార్గవ్, సెక్రటరీ పెసల సుధాకర్, ట్రెజరర్ కనమర్లపూటి వినోద్‌కుమార్, వనితాక్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో వాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో పలువురు దాతల సహకారంతో నిరుపేదలకు అన్ని రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా కేవి. సుబ్బారావు, వాసవిక్లబ్ అధ్యక్షులు భార్గవ్‌లు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో గత 10 సంవత్సరాలుగా పలువురు దాతల సహకారంతో నిరుపేదరికంతో ఉన్న వైశ్యులను గుర్తించి వాసవి, వనితాక్లబ్ ద్వారా ప్రతి సంవత్సరం 12 పన్నెండు నెలల పాటు ఉచితంగా సరుకులు అందజేస్తూ నిరుపేద వైశ్యుల పట్ల వాసవి, వనితక్లబ్ ఎంతో కృషిచేస్తుందన్నారు. అనంతరం పెసల సుధాకర్, చాటకొండు వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ వాసవి, వనితాక్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు దాతలందరూ సహృదయంతో ముందుకు రావడంతో గత 10 సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్, అనుమల శెట్టి సిద్దయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పేరుకే ప్రజదర్బార్.. సిఫార్సులు ఉంటేనే వైఎస్ జగన్ దర్శనం

పులివెందుల, జూలై 7, ప్రభాతవార్త :

రెండోరోజు ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. కానీ జగన్ దరిదాపుల్లోకి పోవడానికి పోలీసులు భారీ గేట్లను ఏర్పాటు చేసి పహారా ఏర్పాటు చేశారు. సిఫార్సు ఉన్న నాయకులకు మాత్రమే దర్శనం కలిగింది. నాయకుల కోసం ప్రజాదర్బార్ ఏర్పాటు చేశారా లేక ప్రజల కోసమా అంటూ బహిరంగ విమర్శలు వినిపించాయి. అధికారంలో ఉన్నప్పుడు అదే విధంగా వ్యవహరించారని, ప్రభుత్వం కోల్పోయినా తీరు మార్చుకోకపోవడం బాధాకరమని వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు విమర్శించారు. తమ గోడు చెప్పుకునేందుకు వచ్చిన సామాన్య కార్యకర్తలకు అక్కడ చుక్కెదురైంది. జగన్‌మోహన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయం లోపల వందల కొద్ది చోటామోటా నాయకులు ఆయన రాకకోసం వేచి చూస్తుండడంతో బయట బారికేడ్ల వద్ద నిలబడ్డ ప్రజలు లోపల ఉన్న వారందరినీ పలకరించడానికి సమయం అంతా సరిపోతుంది. ఇక తమ గోడు ఎవరు వింటారంటూ ఉసూరుమంటూ వెనుదిరిగారు. తమ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు ఇచ్చిన విలువ ఓట్లు వేసి గెలిపించిన సామాన్య ప్రజలకు జగన్ ఇవ్వడం లేదంటూ అక్కడకు వచ్చిన ప్రజలు పెదవి విరవడం గమనార్హం.

## ఫ్యాక్షన్ రాజకీయాలను అంటగలిపినది వైఎస్ కుటుంబమే

పులివెందుల, జూలై 7, ప్రభాతవార్త :



రాష్ట్రంలో జరిగిన ఘోరాలు, నేరాలకు ఎటువంటి సంబంధం లేదని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇష్టదేవుడైన యేసుప్రభు మీద ప్రమాణం చేసి చెప్పాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. 1978 నుండి రాజకీయాలు ప్రారంభించిన వైఎస్ కుటుంబ సభ్యులు ఏనాడూ నేరాలకు పాల్పడలేదని వైఎస్ జగన్ చెప్పగలరా అని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. పులివెందులలోని తన స్వగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం కడప రిమ్స్ నందు దాడికి గురైన వైకాపా కార్యకర్తను పరామర్శించడానికి వెళ్లిన సమయంలో జగన్ మాట్లాడిన ప్రతి మాట అపద్ధమే అన్నారు. న్యాయ వ్యవస్థను కూడా ప్రభావితం చేసి చనిపోయిన వ్యక్తితో వేలిముద్ర వేయించుకుని మరణవాంగ్మూలాన్ని మార్చడం జరిగిందని, అందువల్లనే మేజిస్ట్రేట్ కాంతిమతి 2012 డిసెంబరు 12వ తేదీన విధుల నుండి తొలగించబడ్డారన్నారు. గతంలో తాను చేసిన దాడులకు ప్రతిదాడులే ప్రస్తుతం జరుగుతున్నాయన్నారు. మధ్యాహ్నం భోజనం పెట్టలేదని అవాకులు చవాకులు చెప్పడం పద్ధతి కాదని, నేడు పులివెందుల నుండి ఇడుపులపాయకు వెళ్లే సమయంలో ఏ పాఠశాలలోనైనా పరిశీలించవచ్చన్నారు. సొంత పార్టీ కార్యకర్తలను అప్పుల పాలు చేసింది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, గతంలో 2019లో గత ప్రభుత్వ సమయంలో పనులు చేసిన కాంట్రాక్టర్ల బిల్లులను ఆపి సునకానందం పొంది ఇబ్బందుల పాలు చేశారన్నారు. వారి ఉసురే నేడు జగన్‌కు తగిలిందన్నారు. తనపై ఉన్న ఈడీ, సీబీఐ కేసుల్లో జైలుకు పోకుండా 2029 ఎన్నికల్లో మళ్లీ పోటీ చేసేందుకు అవకాశం ఉండేలా తన ఇష్టదైవాన్ని కోరుకోవాలన్నారు. మా ప్రభుత్వ పాలనలో పులివెందులలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటినీ యధావిధిగా కొనసాగించి పులివెందులను శాంతిముఖంగా నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, తెదేపా నాయకులు రమణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





ఆదివారం కడప కలెక్టరేట్‌లోని అన్ని సెక్షన్ కార్యాలయాలతో పాటు వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ శివశంకర్ విజిట్ చేశారు.

## అంతర్జాతీయ అథ్లెటిక్స్‌చాంపియన్ రామక్రిష్ణకు సన్మానం



ప్రొద్దుటూరు అర్బన్, జూలై 7, ప్రభాతవార్త.

ఈనెల 5న ఉత్తరప్రదేశ్‌లోజరిగిన అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో 200 మీటర్ల పరుగు పందెంలో బంగారుపతకాన్ని సొంతం చేసుకున్న మేడా రామక్రిష్ణను ఆదివారం ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో పలువరు శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. ఈసందర్భంగా ఒంటేరు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోని డాక్టరు. బిఆర్ అంబేడ్కర్ ఇంటర్నెషనల్ స్టేడియంలో 6 దేశాలనుండి 18 మంది క్రీడాకారులు పోటీపడగా మేడా రామక్రిష్ణ బంగారుపతకం సాధించటం ఎంతో గర్వకారణం అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టరు వరుణ్‌కుమార్‌రెడ్డి, మధుసూధన్‌బాబు, శ్రీనివాసులరెడ్డి, విజయమోహన్‌రెడ్డి, పద్మావీరన్నసురేష్, జయరాం, శేఖర్, కెరోజి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కర్యావర్గం ప్రమాణం చేస్తున్న కమిటి సభ్యులు

ప్రొద్దుటూరు అర్బన్, జౌలై 7, ప్రభాతవార్త.

పట్టణంలోని మానవతాస్వచ్ఛందసేవా సంస్థ నూతన కార్యర్గం కమిటి ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక సరస్వతీ వాద్యామందిరం వెంకటేశ్వరపేట్‌లో ఆదివారం సభాధ్యక్షులు వంకదారకళావతి అధ్యక్షతన మానవతాస్వచ్ఛందసేవా సంస్థ నూతన కమిటి ఎర్పడినది, అధ్యక్షులుగా ఇండ్లబాగ్యలక్ష్మీ, కార్యదర్శి మాలేపాటి సుబ్రమణ్యం, కోశాధికారి నిర్మలాదేవి, ఉపాధ్యక్షులు రమేష్, సంయుక్త కార్యదర్శి లయన్ సత్యనారాయణ, ఇసి ఎడుకేషన్ సువర్ణ, ఇసి ఎమర్జెన్సి మునిశేఖర్‌రెడ్డి, ఇసి హెల్త్ నరేంద్రరెడ్డి, ఇసి అవేర్‌నెస్ ప్రసాదరెడ్డి, గౌరవ డైరెక్టర్లుగా సన్నుతి ఎనివాసులు, మాకం సురేష్, డాక్టర్ నాగలక్ష్మీ, నియమితులై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కర్యాక్రమంలో ముఖ్య అథిధులుగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి హాజరైనారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవలో మానవతాస్వచ్ఛందసేవాసంస్థ చేపట్టిన కార్యక్రమాలను కొనియాడారు. ప్రతి ఒక్కరు సేవాదృక్పదంలో పరోపకారం చేయాలన్నారు. మహిళలకు సంస్థ ఆద్వర్యంలో కుట్టుమిషన్‌లను ఎమ్మెల్యే పంఫిణీ చేశారు. ఈకార్యక్రమంలో శివదర్శనందసరస్వతి మాతాజీ మాట్లాడుతూ మానవజీవన లక్ష్యం మోక్షమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, గాజులపల్లె రామచంద్రుడు, నరశింహులు, శ్రీధర్, రంగయ్య, ఓబులరెడ్డి, రమణారెడ్డి, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## తమ గెలుపు కోసం మొక్కు తీర్చుకున్న మహిళ ఇంటికి ఎమ్మెల్యే

కలికిరి, జులై 7, ప్రభాతవార్త:



పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపొందితే తిరుమలకు మోకాళ్లతో కొండకు చేరుకొని మొక్కు చెల్లించుకుంటానని గుట్టపాలెం టీడీపీ నాయకుడు మల్లికార్జునగౌడ్, ఆయన సతీమని గౌరీ వేంకటేశ్వర స్వామిని మొక్కుకున్నారు. పీలేరు నియోజకవర్గానికి ఎమ్మెల్యే అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో టీడీపీ నాయకురాలు గౌరీ తిరుమలకు మోకాళ్లపై చేరుకొని మొక్కు చెల్లించుకున్నారు. దీంతో ఆదివారం వారి ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి వారిని అభినందించారు. తమ ఇంటికి వచ్చిన ఎమ్మెల్యేకి టీడీపీ నాయకుడు మల్లికార్జున గౌడ్, ఆయన సతీమణి గౌరీ ఘన స్వాగతం పలికి దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటరమణారెడ్డి, విజయ్‌కుమార్, అల్లావుద్దీన్, శివయ్య, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కువైట్ నుండి కొండూరు గ్రామానికి చెరిన మృతు దేహం

అట్లూరు, జులై 7, ప్రభాతవార్త:



మండలంలోని కొండూరు గ్రామం కొత్తకోటపాడు కాలనీకి చెందిన గంప చిన్న పెంచలయ్య 55 సంవత్సరాల వయస్సు కువైట్ లో గురువారం వైద్యశాలలో గుండె సర్జరీ జరుగుతుండగా గుండెపోటుతో మృతి చెందాడు. అనంతరం కుమారులు బంధువులు సాయంతో కువైట్ నుండి కొండూరు గ్రామానికి శనివారం రాత్రి 8 గంటలకు మృతు దేహాన్ని గ్రామానికి తీసుక రాగానే భార్య బంధువులు గ్రామస్తులు మృతుదేహాన్ని చూసి కన్నీరు మున్నీరుగా రోదనలతో నిండిపోయింది. చివరి చూపు కోసం నిరీక్షించి ఘనంగా నివాళులర్పించారు.

## ఎమ్మార్పీయస్ 30వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

పీలేరు, జూలై 07 ప్రభాతవార్త:



మహా జననేత మందాకష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీయస్ ఉద్యమం ఆవిర్భవించి నేటికి 30 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీయస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మందకష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్న సందర్భంగా పీలేరు నియోజకవర్గ కేంద్రమైన పీలేరు పట్టణంలోని మోడల్‌కాలనీలో ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు గండికోట హుస్సేనయ్య, వేపులబైలులో ఎంఎస్‌పీ పీలేరు మండల అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఎస్‌పీ పీలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి గండికోట వెంకటేష్, ఎమ్మార్పీయస్ నియోజకవర్గం కో ఇన్‌చార్జి అమరాల వెంకటరమణ, టీడీపీ బీసీ యువ నాయకులు వసంతల రాజా(మేస్త్రీ రాజా) తెదేపా నాయకులు గాయం వెంకటరెడ్డి, చంద్రారెడ్డి, గణేష్, చరణ్‌లు హాజరై మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఎమ్మార్పీయస్ జెండా ఆవిష్కరించిన అనంతరం మంద కష్ణ మాదిగ జన్మదిన కేకు కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల ఉద్యమ చరిత్రలో ఎంతోమంది మాదిగ ఉద్యమ నాయకులు అసువులు బాసి అమరవీరులైయ్యారని వారి త్యాగం వెలకట్టలేనిదని అతి త్వరలోనే మందకష్ణ మాదిగ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధించుకోబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ 30 ఏళ్ల చరిత్రలో కేవలం ఒక షెడ్యూల్ కులాల వర్గీకరణ ఉద్యమమే కాకుండా బడుగు బలహీన వర్గాల కొరకు వద్దులు, వితంతువులకు ప్రత్యేక ప్రతిభావంతుల గొంతుకై నిలిచి ఆరోగ్యశ్రీ స్ఫూర్తి దాత అయిన మందకష్ణ మాదిగకు యావత్ ప్రజానీకం రుణపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ మండల అధ్యక్షులు చరణ్‌కుమార్, వంశీ, కిరణ్, కష్ణయ్య, శంకర, నరేష్, శ్రీకాంత్‌రెడ్డి, గండికోట రెడ్డికుమార్, రాజశేఖర్, ప్రసాద్, మంజుల, సిద్దమ్మ, నాగరాజ, తాతయ్య, పవన, నరేష్, హరీష్, రాజా, వెంకటరాము, వెంకటయ్య, చిన్నయ్య, సీతయ్య ,రమణ, మునిరత్న తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివద్ధి నల్లారి కుటుంబంతోనే సాధ్యం

పీలేరు, జూలై 07 ప్రభాతవార్త:



నియోజకవర్గ అభివద్ధి నల్లారి కుటుంబంతోనే సాధ్యమని రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు తెదేపా సీనియర్ నాయకులు పులి సత్యనారాయణరెడ్డి ఒ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల జగన్‌రెడ్డి నియంత పాలనతో ఉన్నత పదవుల్లో ఉండి తమ బాధ్యతను మర్చిన వైసీపీ మాజీ మంత్రులు, నాయకులు, నియోజకవర్గాన్ని అధోగతిపాలు పట్టించారన్నారు. అధికారం ఉంది కదా అంటూ అదే దోరణిలో విర్రవీగడం సబబు కాదన్నారు. అధికారం ప్రజల తీర్పు మనం చేసే కార్యక్రమాలు అభివద్ధిని బట్టి ప్రజలు ఆదరిస్తారన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజలు మన్ననలు పొందడం నల్లారి కుటుంబానికే సాధ్యమన్నారు. స్థానిక ఎన్నికలు ప్రజా స్వామ్య పద్దతిలో కాకుండా అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా ప్రజల్ని ప్రతిపక్షాన్ని పరీక్షించడం ఎలా ఉంటుందనేది ప్రజలు నిర్ణయించారన్నారు. నియోజకవర్గంలో నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి గెలుపు ప్రజల్లో మరో మలుపుకు శ్రీకారం చుట్టడం హర్షనీయమన్నారు. నియోజకవర్గ పరిధిలో అక్రమాలు, దోపిడీ దౌర్జన్యాలకు తావివ్వకుండా నల్లారి కషోర్‌కుమార్‌రెడ్డి గెలుపుతో ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## మినీలారీ, కంటైనర్ డీ ఒకరు మృతి, ఇద్దరి తీవ్రగాయాలు

దువ్వూరు, జూలై 7, ప్రభాతవార్త.



మండల పరిధిలోని జాతీయరహదారిలో ఆదివారం మినీలారీ, కంటైనర్ డీకొనటంతో లారీలోని అంబటిసాయి(25) అనే యువకుడు మృతిచెందగా, మరోఇద్దరు తీవ్రగాయలతో ప్రొద్దుటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై ఏయస్ఐ రాంమూర్తి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విరాలలోకి వెళ్ళితే హైదరాబాద్ నుండి తిరుపతికి మినీలారీ వెళ్ళతూ మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట సమీపంలోని పెట్రోలు బంకు దగ్గర జాతీయ రహదారిలో మినీలారీ కంటైనర్ డీకోనటంతో లారీ ముందు బాగం నుజ్జునుజ్జు అయినది అందులోగల ముగ్గురు తీవ్రగాయాలపాలైనారు వారిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అంబటిసాయి మృతిచెందాడు.

## అక్రమ రవాణా అధికం-చలానాలు స్వల్పం

రైల్వేకోడూరు అర్బన్, జులై 7, ప్రభాతవార్త:



రాజంపేట సబ్ డివిజన్ పరిధిలోని రైల్వేకోడూరు రేంజ్ లో అక్రమ కలప రవాణా అధికంగా సాగుతున్నట్లు తెలుస్తుంది. అయితే దీనికి తగ్గట్లు ఆ శాఖ అధికారులు ప్రభుత్వానికి ఆదాయం లేకుండా స్వల్పంగా చలానాలు ఇచ్చి, ప్రభుత్వ ఆదాయలకు గండి కొట్టి కులాభాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. దీనంతటికీ కారణం అటవీ శాఖ అధికారుల మధ్య రగులుతున్న విభేదాల సెగే. రాష్ట్రంలో అత్యంత కలప సంపదకు రాజంపేట ఫారెస్ట్ డివిజన్లోని రేంజి పరిధిలో ఉన్న శేశచలం అడవులే అత్యంత కలప తరుపుకు పేరుగాంచిందని చెప్పవచ్చు. ఈ ప్రాంతాలలో అత్యంత విలువైన ఎర్రచందనం, టేకుతో పాటు వివిధద రకాల విలువైన కలప సంపద ఉన్నట్లు ప్రభుత్వమే గుర్తించింది. అయితే వీటిని కాపాడాల్సిన అటవీ శాఖ అధికారులు కంచె చేను మేసిందన్న చందంగా అటవీ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. కొంత మంది అరికట్టాలని చూస్తే, అధిక శాతం మంది అక్రమార్కులకు అండగా నిలిచి స్వలాభాలకు నాంది పలుకుతున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల రైల్వేకోడూరు రేంజ్ పరిధిలో రాజంపేట సబ్ డివిజన్ పరిధిలో వీరి మధ్య ఉన్న విభేదాలతో వీరు చేసిన అక్రమాలు సెలవు పై వెళ్లిన అధికారులపై నిందలు వేసి స్వలాభాలకు పాల్పడిన వారు నిజాయితీగా వ్యవహరించడం చూస్తుంటే వీరి అక్రమాలకు అడ్డే లేకుండా పోయినట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఇటీవల కోడూరు రేంజర్ శ్యామసుందర్ ను వివరణ కోరగా తాను ఈ రేంజ్ కి కొత్తగా వచ్చానని వివరణ ఇచ్చారు. ఏది ఏమైనప్పటికీ అధికంగా ప్రభుత్వానికి ఆదాయం రావాల్సిన కోడూరు రేంజ్ పరిధిలో అధికారుల అలసత్వానికి భారీ స్థాయిలో ఆదాయానికి గండి పడినట్లే తెలుస్తుంది.

## విభజన అంశంపై చర్చించడం హర్షించదగ్గ విషయం

కడప వైద్యవిభాగం, జులై 7, ప్రభాతవార్త:



ఇరు రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబునాయుడు విభజన అంశంపై చర్చ జరపడం హర్శించదగ్గ విషయమని అయితే తెలంగాణ పాలకులు గమనించాల్సిన విషయం ఏమిటంటే హైదరాబాదు దేశంలో అత్యంత ఆదాయనగరంగా అభివృద్ధి చెందిందంటే ఆంధ్రపాలకులు ఆంధ్రా ప్రజలు అని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు తెలిపారు. ఉమ్మడి ఆస్తులు రావాల్సిన బకాయిలపై చర్చిచాల్సింది పోయి విభజన అంశాల్లో లేని తిరుమల తిరుపతి దేవస్థానం ఏడుకొండల్లో వాటా కావాలని హైదరాబాదులోని ఆంధ్రాకు భవనాలు అప్పగించడం పోర్టుల్లో శ్రీశైలం జలాశయం నుంచి 511 టీఎంసీల నీటి వాటా కావాలని పోలవరం ప్రాజెక్టు కింద ఉన్న ఏడు మండలాలు ఇవ్వాలని కోరడం మంచిది కాదన్నారు. హైదరాబాదు నుంచి వచ్చే ఆదాయంలో ఆంధ్రాకు వాటా తెలంగాణ పరిశ్రమల్లో వాటా ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆంధ్ర రాష్ట్రం విడిపోయి రూ.16 వేల కోట్లు తెలంగాణా నుంచి ఆదాయం కోల్పోవడం రాజధాని రాష్ట్రంగా రాష్ట్ర ప్రజలు భరించారు. చంద్రబాబు సీఎంగా ప్రజల సంక్షేమం, ఉద్యోగుల నెలసరి జీతాలు ఆటంకం కలగకుండా చేశారని బాలదాసు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేకు మహాస్వప్నికుడు పుస్తకాన్ని అందజేసిన టీడీపీ నాయకులు



కడప వైద్యవిభాగం, జులై 7, ప్రభాతవార్త:

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు జీవిత చరిత్ర మహాస్వప్నికుడు పుస్తకాన్ని గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు వెంకట్ కోడూరి ప్రచురించిన పుస్తకాన్ని ప్రొద్దుటూరు నూతన ఎమ్మెల్యే వరదరాజులురెడ్డికి అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్నారైలు మరియు టీడీపీ నాయకులు పనితీరు మహాద్భుతం అని కొనియాడారు. అలాగే ఎన్‌ఆర్‌ఐలు మరియు టీడీపీ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ తెదేపా కువైట్ ఉపాధ్యక్షులు షేక్ రహమతుల్లా, షేక్ ఖాదర్‌బాషా, గౌస్ నగర్ టీడీపీ నాయకులు సజ్జాద్ బాషా, బులెట్ నూర్, పీర్‌బాషా, షామీర్ హుసేన్, కొమ్మలపాటి, నటరాజ పాల్గొన్నారు.

## నూతన ఉచిత కల్యాణమండపం ప్రారంభం



రాయచోటి, జులై 7, ప్రభాతవార్త:

నూతన ఉచిత కల్యాణ మండపం ప్రారంభోత్సవంలో శ్రీ సాయి విద్యా సంస్థల అధినేత కె.పి.వి.సుబ్బయ్య ఓబులవారిపల్లి మండలం, గాదెల వెంకట రామాపురంలో కీ.శే.పల్లా పెద్ద సుబ్బరాయుడు జ్ఞాపకార్థం వారి సతీమణి పల్లా గిరిజా రాయుడు కుమారులు కిశోర్, కిరణ్, అనిల్ కుమార్‌లు వారి ఊరిలో ఉచితంగా అందరికీ కల్యాణ మండపం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల అధినేత కేపీవీ సుబ్బయ్య హాజరై కీ.శే.సుబ్బరాయుడు విగ్రహావిష్కరణ సభకు హాజరయ్యారు. గొప్ప మనస్సు ఉన్న వ్యక్తి పల్లా పెద్ద సుబ్బరాయుడు అని సుబ్బయ్య తెలిపారు. పెద్ద సుబ్బరాయుడు కుమారులు వారి తండ్రి ఆశయం కోసం చేస్తున్న కృషి చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు, ఊరి పెద్దలు, మరియు ప్రజలు పాల్గొన్నారు.

## రాజంపేట పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా రమణయ్య యాదవ్

రామాపురం, జులై 7, ప్రభాతవార్త:



రాజంపేట పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్ట పల్లి పంచాయతీ బి.రాచపల్లికి చెందిన మేర రమణయ్య యాదవ్ శనివారం రాయచోటి టీడీపీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చామర్తి జగన్‌మోహన్ రాజు నియామక పత్రాన్ని అందించినట్టు మేర రమణయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చినందుకు రాష్ట్ర రవాణా శాఖ, క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి అన్నమయ్య రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు లక్కిరెడ్డిపల్లి, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారక నాథ్‌రెడ్డికి టీడీపీ మండల నాయకులు, ఎస్.ఆర్.అంజనారెడ్డి, వినోద్‌రెడ్డి, శ్రీనివాసులు యాదవ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా గెలుపు కోసం తన వంతు కృషి చేసినందుకు అధిష్టానం గుర్తించి ఈ పదవి ఇచ్చారని ఆయన తెలిపారు.

## వాసు అన్నపై అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి


కడప వైద్యవిభాగం, జులై 7, ప్రభాతవార్త:



కొందరు వైసీపీ ముసుగులో ఉన్న వారు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డిపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని టీడీపీ నాయకులు అప్సర్‌ఖాన్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వాసు అన్న అందరి వాడు, అందరి కోసం పని చేసేవాడు, కులమతాల తారతమ్యం లేకుండా అందరి సమస్యలు ఓపికగా విని సానుకూలంగా స్పందించి పరిష్కరించే కుటుంబం వారిదన్నారు. ఈ అబద్ధపు ప్రచారాలు చేసే వారు మానుకోకపోతే ప్రజలే మీకు బుద్ధి చెబుతారన్నారు.

## కురవంకలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం

మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని రూరల్ మండలం కురవకంలోని సాయి బాబ కళ్యాణ మండపం నందు ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు ఘన సన్మానం చేశారు. తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిటిసి హారతి, టిడిపి నాయకులు బిల్లే రెడ్డిప్రసాద్, జేసిబి మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు, ఈశ్వర్‌నాయుడు, గాంధీ, రమేష్, కప్పల శ్రీరాములు, మోహన్‌లు పాల్గొని ఎమ్మెల్యేకు శాలువతో ఘనంగా సన్మానించారు. మేళతాళాలతో ఎమ్మెల్యేను స్వాగతించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు.

## ఘనంగా ఎంఆర్‌పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం

కడప వైద్యవిభాగం, జులై 7, ప్రభాతవార్త:



ఎంఎస్‌పీ కడప జిల్లా అధికార ప్రతినిధి కె.మాతయ్య బాబు మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం ఎంఆర్‌పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నగరంలోని మహావీర్ సర్కిల్‌లో మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య ఆధ్వర్యంలో వికలాంగుల సైతం వందలాది మందిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాతయ్య బాబు మాదిగ మాట్లాడుతూ అనగారిన వర్గాల ఆశా జ్యోతి పేద బడుగు బలహీన వర్గాల నాయకుడు ఆరోగ్యశ్రీ ప్రధాత వికలాంగులకు అండగా నిలబడ్డ ఉద్యమ వీరుడుగా 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో బడుగు, బలహీన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించిన మాదిగ జాతి ముద్దు బిడ్డ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అనన అని ఆయన నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని మళ్లీ జన్మంటూ ఉంటే మాదిగ జాతి కోసమే పుట్టాలని మాదిగ జాతికి ఘన కీర్తి తెచ్చి పెట్టిన మా అన్న మందకృష్ణ మాదిగ అన్నకు కడప జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల తరుపున పుట్టిన రోజు సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, వీహెచ్‌పీఎస్ కడప జిల్లా దుంపలగట్టు మాతయ్య, ఎంఎస్‌పీ మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత, ముఖ్య అతిథులుగా పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి యాచకులకు అన్నదానం చేసి ఈ ర్యాక్రమాన్ని ప్రారంభించారు. మంజుల, ప్రసాద్ నాగయ్య, లలిత, ప్రేమలత, తులసి, ఆంజనేయులు, రెడ్డిబాబు, వెంకటరమణ, ఎల్లాంరెడ్డి, పాలగిరి కొండయ్య, మహిళా నాయకురాళ్లు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంతానం లేని దంపతులకు శుభవార్త

కడప వైద్యవిభాగం, జులై 7, ప్రభాతవార్త:



సంతానం లేని దంపతులకు సంతాన భాగ్యం కల్పించడమే లక్ష్యంగా అత్యుత్తమ్మ వైద్య సేవలు అందిస్తున్నామని చెన్నై ఫర్టిలిటీ ఎసెంటర్ అండ్ రీసెర్చి ఇన్సిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ డా.వీఎం థామస్ తెలిపారు. ఆదివారం కడప నగరంలో హరిత హోటల్‌లో సంతానం లేని దంపతుల కోసం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో వంద నుంచి 120 మంది దంపతులు రావడంతో వారికి వవైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు తక్కువ వైద్య ఖర్చులతో చికిత్సలు అందించడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నై ఫర్టిలిటీ సెంటర్ వైద్యులు, వైద్య సిబ్బంది, సంతానలేమి దంపతులు పాల్గొన్నారు.

## నిఖా వేడుకల్లో పాల్గొన్న మంత్రి



రాయచోటి, జులై 7, ప్రభాతవార్త:

రాయచోటి, చిత్తూరు, మదనపల్లి బైపాస్ రోడ్డులో ఉండే రాజధాని కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన ముస్లిం మైనార్టీ సోదరుని నిఖా వేడుకల్లో వారి పిలుపు మేరకు ముఖ్య అతిథిగా ఏపీ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖామంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 15న జరుగు జంప్‌రోప్ పోటీలలో నమోదు చేసుకొండి

మైదుకూరు జులై 7, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ జంప్‌రోప్ స్పోర్ట్స్ సంఘం ఈ నెల 15న మధ్యాహ్నం 2 గంటలకు మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా ఎంపికలు జరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 15 లోపు తమ పేర్లు నమోదు చేసుకొవలసినదిగా కొరారు. జిల్లాలో విభాగం వారిగా ఎంపికైన విద్యార్థులు ఈ నెల 27-28 తేదిలలో నంద్యాల జిల్లాలో 5వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జంప్ రోప్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గోనుటకు వీలుంటుందన్నారు. జిల్లా విభాగం వారిగా ఎంపికైన విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఫారం, ఈవెంటు ఫారం అందజేయబడునని మీజిల్లా నుండి ఒక్క క్రీడాకారుడు మరియు క్రీడాకారిణీ రెండు రిజిస్ట్రేషన్ ఫారంతో పాటు ఆధార్ కార్డు మరియు స్కూల్ స్టడీసర్టిఫికెట్ జతపరిచి పాస్ పోర్టు సైజు పోటోలు ఈ పారంకు అంటించవలసినదిగా తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్బావ దినోత్సవం



మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త :

ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం, వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణమాదిగ 59వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఎస్‌పి పట్టణ ఇన్‌చార్జ్ రాజ ఆధ్వర్యంలో కుమారపురంలో, రాయపేట రమణ, బండ్రేవు రమణ ఆధ్వర్యంలో రామారావు కాలనీలో, శ్రీరాములు ఆధ్వర్యంలో బసినికొండ, మనోహర్ ఆధ్వర్యంలో గాంధీపురం, ఎమ్మార్పీఎస్ అంజప్ప ఆధ్వర్యంలో మాదిగపల్లెలో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణచేసి కేక్‌కట్ చేసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్‌పి జాతీయ నాయకులు ఎస్.నరేంద్రబాబుమాదిగ, వై.రవిమాదిగ, ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆరేటి వాసు మాట్లాడారు. గత 29ఏళ్ళుగా అనేక సామాజిక మానవతా ఉద్యమాలతో తెలుగునేలను పునీతం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందన్నారు. వికలాంగుల పెన్షన్ కోసం పోరాటాలు చేసిన మందక్రిష్ణమాదిగను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 10 నుంచి మహాభారత యజ్ఞం ప్రారంభం

కలికిరి, జులై 7, ప్రభాతవార్త:

కలికిరి-కలకడ రోడ్డు మార్గంలోని మహల్ రాజుపాల్లి గ్రామం మహల్ క్రాస్‌లో ఈనెల 10 నుంచి మహాభారత యజ్ఞం కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమం మహాభారత వరపుత్రుడు సాత్విక్‌రెడ్డి మరియు రిటైర్డ్ వీఆర్వో మదన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనుంది. మహాభారత యజ్ఞంలో మహల్, గుండ్లూరు, తిమ్మాపురం, కలకడ తదితర పంచాయతీల ప్రజలు కూడా మహాభారత యజ్ఞంలో పాలు పంచుకోనున్నారు. పగటి హరికథ, బంగారుపాలెం మండలానికి చెందిన ఆలిండియా రేడియో అండ్ టీవీ ఆర్టిస్ట్ గానకోకిల బిరుదాంకితురాలు భాగవతారి రెడ్డికుమారి ద్వారా హరికథ, శ్రీ వెంకటేశ్వర నాట్యకళామండలి శ్రీ మల్లికా మేనేజర్ బఫూన్ దేవాల ఆధ్వర్యంలో రాత్రి నాటకాలు జరుగుతాయని ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని వారు కోరారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త :

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రశాంత్‌నగర్, క్రిష్ణారెడ్డి కళాశాల, కోమిటివానిచెరువు కట్ట వద్ద ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని విధిగా చేపట్టి పచ్చదనాన్ని పెంపొందింపచేయాలన్నారు. ప్రతి వీధిలోనూ మొక్కలు నాటేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించినపుడే వాతావరణంలో కాలుష్య నియంత్రణ చేపట్టవచ్చునన్నారు. అనంతరం ఈస్ట్‌పేట ధనలక్ష్మి క్లాత్‌హాల్ నందు ఆషాడమాసం కేజిసేల్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే నివాసం వద్ద వెబ్‌సిరీస్ సినిమా ట్రైలర్ లాంచ్ చేశారు. కురవంకలోని కళ్యాణమండపంలో ఆ ప్రాంత వాసులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. బసినికొండలోని హైకేప్ కాఫి సెంటర్‌ను ప్రారంభించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో కమీషనర్ ప్రమీళ, మున్సిపల్ సిబ్బంది, రాటకొండ గురుప్రసాద్, జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, దారం అనిత, టిడిపి నాయకులు షంషీర్, నాగూర్‌వల్లి, రెడ్డిప్రసాద్, ఆంజినేయులు నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో జనసేన విజయోత్సవ ర్యాలీ



మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త :

పట్టణంలోని పురవీదుల్లో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్‌మహేష్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ ఘనంగా రిగింది. జనసేన పార్టీకార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభించి అంబేద్కర్ సర్కిల్, శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహం వరకు ర్యాలీ చేపట్టి పాలాభిషేకం చేసి గజమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మైఫోర్స్‌మహేష్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ వందశాతం విజయం సాధించి చరిత్ర సృష్టించిందన్నారు. ఈ గణ విజయాన్ని పురష్కరించుకొని ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాజకీయపార్టీకి సాధ్యం కానిటి వంటి ఫలితాలు జనసేనకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరుజిల్లా లీగల్‌సెల్ అధ్యక్షులు అమరనారాయణ, పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిన్నారాయల్, తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ సాయినాథ్, పీలేరు ఇన్‌చార్జ్ బెజవాడ గణేష్, రాయచోటి సయ్యద్ పఠాన్, మైఫోర్స్ అధ్యక్షులు హరిబాబు, నాయకులు ఈశ్వరయ్య, గంగాదర్, మల్లికార్జున, చిరంజీవి, తోట కళ్యాణ్, అడపా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి

కలికిరి, జులై 7, ప్రభాతవార్త:

తమ నాయకుడు పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందాలని అహర్నిశలు కృషి చేయడం తమ నాయకుడు పీలేరు ఎమ్మెల్యేగా కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంతో తమ నాయకుడిని ఇంటికి ఆహ్వానించి విందు ఇవ్వాలని అనుకున్నాడు. ఈ మేరకు శనివారం మండలంలోని గుట్టపాలెం పంచాయతీ ఎల్లంపల్లెకు చెందిన బాలాజీ నగిరిపల్లెకు చేరుకొని తమ గ్రామంలోని ఎల్లంపల్లె గ్రామానికి తామిచ్చే విందుకు హాజరు కావాలని ఎమ్మెల్యేని కోరారు. దీంతో ఆదివారం పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఎల్లంపల్లె గ్రామానికి వచ్చారు. దీంతో తెదేపా యువ నాయకుడు బాలాజీ ఆయన సతీమణి యశోధలు తన తండ్రి వెంకటరమణ, పద్మావతిలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. తమ గ్రామానికి ఎమ్మెల్యే విచ్చేస్తున్నారని సమాచారం రావడంతో అధిక సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పర్యటనలో పాల్గొన్నారు. వారందరికి వి.బాలాజీ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం టీడీపీ సీనియర్ నాయకులు నల్లారి చంద్రకుమార్‌రెడ్డి, గుట్టపాలెం నాయకులు వెంకటరమణారెడ్డి, విజయకుమార్‌రెడ్డి, మేడికుర్తి మాజీ ఎంపీటీసీ జనార్దన్‌గౌడ్, మైనార్టీ నాయకులు అల్లావుద్దీన్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫారెస్ట్ అధికారుల ముమ్మర తనిఖీలు



మైదుకూరు జులై 7, ప్రభాతవార్త :

ఎర్రచందనం పరిరక్షణలో భాగంగా ప్రధాన కూడళ్ల అయినటువంటి మైదుకూరు, వనిపెంట, బస్వాపురం టోల్ ప్లాజా, కూడలి మరియు ఖాజీపేట రహదారుల దగ్గర శనివారం రాత్రి సమయంలో ఆకస్మిక నాకాబంది నిర్వహించి వాహనములను తనిఖీ చేయడం జరిగిందని ఫారెస్టు సబ్-డిఎఫ్ఒ దివాకర్ తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేసేవారు ఎంతటి వారైనా వదిలిపెట్టెది లేదని అలాంటి వారెవరైన దొరికితే తప్పక శిక్షపడుతుందని తెలియ జేశారు. ఈ తనిఖీలు నిత్యం జరుగుతుంటాయన్నారు. ఈ తనిఖీలలో ప్రొద్దుటూరు ఎఫ్ఆర్వో హేమాంజలి, వనిపేంట ఎఫ్ఆర్వో ప్రణీత్‌రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉనికి కోసమే జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా దర్బార్




కడప వైద్యవిభాగం, జులై 7, ప్రభాతవార్త:

గడిచిన ఐదేళ్లలో అధికారంలో ఒక్క సారి కూడా ప్రజాదర్బార్ నిర్వహించని జగన్ అధికారం కోల్పోగానే ఉనికి కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారని టీఎన్‌ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని టీఎన్‌ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ చేసిన ఐదేళ్ల పాలన చూసి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని ఇప్పుడు ఆయన ఉనికి కోసమే ప్రజా దర్బార్ నిర్వహించడం సిగ్గుచేటన్నారు. అప్పుల ఏపీని స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే తెదేపా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌ఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు అనిల్, జిల్లా నాయకులు ఏటూరి లోకేష్, విశ్వనాథ్, శ్రీనివాసులు ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యస్కూల్‌లో గ్రీన్‌ఇండియా మిషన్ కార్యక్రమం



మదనపల్లెక్రైం, జులై 7 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ మొదటి బ్రాంచ్‌లో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజిఎం సురేష్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంపకం బావితరాలకు ఆధారమని నేటి నాటిన మొక్కలే పెద్ద చెట్లు అయి పర్యావరణాన్ని పరిరక్షించడంలో తోడ్పడుతాయన్నారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ పచ్చని చెట్లు భవిష్యత్తుకు దోహదపడేలా పిల్లలు ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీన్ నూర్, సి.బ్యాంచ్ ఇన్‌చార్జ్ వెంకటేష్, ఏఓ రమేష్, సిసిఈ ఇన్‌చార్జ్ గోపినాథ్, ప్రైమరీ, ప్రీప్రైమరీ ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీక ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మానం



మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త :

వాల్మీకి ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మానసభకు రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యే, శాసనమండలి, జడ్పిఛైర్మెన్ నుంచి సన్మాన కార్యక్రమం చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన ఎంపి అంబికాలక్ష్మినారాయణ, ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, జయరామ్, పార్థసారధి, ఇరూపాక్ష, ఎమ్మెల్సీ బిటి నాయుడు, జడ్పిఛైర్మెన్ గిరిజమ్మకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలోని 50 లక్షల వాల్మీకుల హక్కు ఎస్టీ పునరుద్ధరణచేసి వాల్మీకుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి వాల్మీకిసంఘం రాష్ట్ర సభ్యులు కొత్తగూడెం శంకర, యువసేన అధ్యక్షులు న్యాయవాధి శంకర, నాయకులు యనముల నారాయణ, నరసింహులు, రాజశేఖర్, మేకల రామన్న తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ జాతి మణిరత్నం

తంబళ్లపల్లె, జులై 7, ప్రభాతవార్త:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాదిగ జాతి అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ జాతికే మణిరత్నమని ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి వేటా మల్లికార్జున, పెద్దమండెం ఇన్‌ఛార్జి వెంకటప్ప, మండల అధ్యక్షుడు భాస్కర్‌లు కొనియాడారు. ఆదివారం తంబళ్లపల్లె క్రాస్ రోడ్డులో ఎమ్మాంర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంతో పాటు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఎంఆర్‌పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పతాకావిష్కరణతో పాటు భారీ కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకు మందకృష్ణ మాదిగ చేస్తున్న కృషి అనిర్వచనీయమని వర్గీకరణ సాధించేంత వరకు విశ్రమించేది లేదన్నారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు ఎంఆర్‌పీఎస్ జిందాబాద్, మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలంటూ హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ జగదీష్, భాను ప్రకాష్, బొజ్జప్ప, గంగాధర్, శివమణి, చెన్నకృష్ణ, రమణ, టీడీపీ నాయకులు ఉత్తమరెడ్డి, రామచంద్ర, చలపతి నాయుడు, రెడ్డప్పలు పాల్గొన్నారు.



## మర్యాదపూర్వక కలయిక..

**రాయచోటి, జులై 7, ప్రభాతవార్త:**
రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబును ఆదివారం రాయచోటి, కె.రామాపురం టీడీపీ యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సుగవాసి ప్రసాద్‌బాబుకు పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జగదీష్, తేజేష్, అనిల్, నవీన్, నాగేష్, హేమంత్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి కుల బాంధవుల అభివద్దే మన లక్ష్యం



**ప్రొద్దుటూరు, జూలై 07 ప్రభాతవార్తః**
రాష్ట్రంలోని పద్మశాలియ కుల బాంధవులను అన్ని రకాలుగా అభివద్ధి చేయడమే మన లక్ష్యమని రాయలసీమ ప్రాంతీయ పద్మశాలియ సంఘం సమావేశంలో పద్మశాలీయ సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం స్థానిక పద్మశాలీయ కళ్యాణమండపంలో కడప జిల్లా పద్మశాలీయ సంఘం ఆద్వర్యంలో రాయలసీమ ప్రాంతీయ పద్మశాలీయ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పద్మశాలీయ సంఘం అభివద్ధి కుల బంధువుల అభివద్ధిపై చర్చించి కొన్ని అంశాలను తీర్మానించారు. ప్రధానంగా ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి దేవాలయం సమీపంలో పద్మశాలీయ నిత్య అన్నదాన సత్రం స్థల సేకరణ మరియు ఆంధ్రప్రదేశ్ పద్మశాలియ సంఘం ఏర్పాటు అలాగే ప్రభుత్వ పథకాలు కుల బాంధవులకు చేరేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. అలాగే కడప జిల్లా పద్మశాలీయ మహిళా విభాగం అధ్యక్షురాలిగా గునిశెట్టి సునంద, కడప జిల్ల పద్మశాలియ డాక్టర్స్ విభాగం అధ్యక్షులుగా డాక్టర్ తనికంటి మునిరామ్ ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొంకతి లక్ష్మీనారాయణ, వద్ది నరసింహులు, నందం లక్ష్మణ్‌కుమార్, మడతనపల్లి ఓబులపతి, భీమునిపల్లె వెంకట సుబ్బయ్య, జీవి.నాగేశ్వరరావు, గుత్తికొండ ధనుంజయరావు, బల్లా పరమేష్, నారాయణ వెంకట నారాయణ చెన్నా వెంకట కష్ణయ్య, మేరువ వెంకట నరసింహమూర్తి, బోగా ఆనంద్, మేరువ పెంచలయ్య, సోము జానకి రామయ్య, అగ్గారపు శ్రీనివాసులు, జయపెరుమాల్, గునిశెట్టి సాయి, గునిశెట్టి సురేష్‌బాబు, గంజి సదానంద, బనపాటి సింగరయ్య, బలదుర్గం మునుస్వామి, మేరువ ప్రసాద్, చెన్నా చంద్రబాబు, సాదు అశోక్, చెన్నా రంగస్వామి, బూసా బాలయ్య, జక్క లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు

**లక్కిరెడ్డిపల్లె, జులై 07, ప్రభాతవార్త:**
మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా భక్తులు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ తల్లి వర్షాలు కురిపించాలని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు, పూజలు నిర్వహించారు. ఉదయం జాతరలో జనం పోటేత్తారు క్యూలైన్లు కిక్కిరిచాయి. జాతర ప్రాంగనమంతా భక్తులతో కిటకిటలాడింది. చిరువ్యాపారులు, బెల్లపుచెరుకులు, గ్గమ్మ జాతరలో ఆనవాయితి గంగమ్మ జాతరలో భక్తులు ఇబ్బందులు-పడకుండా చలువపందిళ్లు త్రాగు నీరు అన్ని ఏర్పాట్లు ఆలయ ప్రత్యేక అధికారి మారుతి ప్రసాద్ చేశారు. వచ్చిన భక్తులకు చేల్లు వంశీయులు అర్చకులు గ్గరాజు యాదవ్ వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మారుతి ప్రసాద్ యాదవ్ ఆలయ సిబ్బంది మధుసూధన్ రెడ్డి భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





మాజీ సిఎం వైఎస్ జగన్ మరియు కడప ఎంపి అవినాష్‌రెడ్డిని కలిసిన వైఎస్ఆర్‌సిపి ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు వీరబల్లి నాగేంద్రరెడ్డి

## ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



**రాయచోటి, జులై 7, ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి ఏఎన్ఎంల అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం వంద నుంచి 150కిమీ దూరంలో ఉండే సచివాలయాలకు పంపారన్నారు. రీ రిప్లైమెంట్‌లో ఉన్న తమను వవెంటనే గతంలో తాము పనిచేస్తున్న హెల్త్ సబ్ సెంటర్లకు పంపించాలని కోరారు. కాంట్రాక్టు పద్ధతిలో పని చేసే కొంత మందిని సదరు ప్రాంతాలకు పంపించారని వారిని తిరిగి యథా స్థానంలోకి తీసుకురావాలని విన్నవించారు. గత ప్రభుత్వంలో ఏఎన్ఎంలుగా ఉన్న వారికి జీఎన్ఎం శిక్షణ ఇప్పించి రెండు సంవత్సరాల నాలుగు నెలలు గడుస్తున్నా వారిని ఉంచడం వల్ల ఇబ్బందులు తప్పడం లేదని ఆయనకు వివరించారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి మండిపల్లి ఏఎన్ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## హత్యా రాజకీయాలతో పెరిగినదే వైఎస్ కుటుంబం

**పులివెందుల, జూలై 7, ప్రభాతవార్త :**
పులివెందులలో హత్యా రాజకీయాలతోనే వైఎస్ కుటుంబం పైకి వచ్చిందని, వైఎస్ కుటుంబం రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి విలేకరి నారాయణ, పెద్దకుడాల క్రిష్ణారెడ్డి, నగరిగుట్ట మహేష్, ఇలా ఎంతోమందిని హత్య చేయించి పునాదులు వేసుకుంటూ రాజకీయంగా స్థిరపడ్డారని, ఇప్పటికీ ఆ భయాన్ని చూపించే పులివెందులలో రాజకీయం చేస్తున్నారని, అటువంటి చరిత్ర కలిగిన వైఎస్ జగన్ నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పులివెందులలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల వేంపల్లెలో జరిగిన ఘర్షణ సంఘటనకు సంబంధించి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడడంపై ఆయన విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా వేంపల్లెలో జరిగిన సంఘటనలో కేవలం 10గంటల్లోనే పోలీసులు సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకున్నారని, అది తెలుగుదేశం పార్టీ నిబద్ధత అన్నారు. ఈ ప్రాంతాన్ని హత్య రాజకీయ ప్రాంతంగా మార్చింది మీ కుటుంబమని, అది మరిచిపోయి మాట్లాడటం తగదన్నారు. దౌర్జన్యాలు చేసేది మీరు.. నిందలు వేసేది తెలుగుదేశం పార్టీపైనా అని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా పులివెందుల ప్రాంతాన్ని పాడా నిధులతో అభివృద్ధి చేస్తామని చెప్పి సర్వనాశనం చేశారని, అభివృద్ధి పనులు ఏమిటో మేము చూపిస్తామన్నారు. పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి వైపు తీసుకునేందుకు మా పార్టీ ఎప్పుడూ కృషి చేస్తుందని, ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, తప్పకుండా ఈ ప్రాంతం అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తామన్నారు. ఇప్పటికైనా జగన్ తన పార్టీని ఎలా కాపాడుకోవాలో చూసుకోవాలి తప్ప మాకు సూచనలు చేయడం, మాపైన నిందలు వేయడం మానుకోవాలన్నారు. నిజానిజాలు ప్రజలకు తెలుసునన్నారు.



## ఉత్తమ సమాజ నిర్మాణమే లక్ష్యం

**వేంపల్లె, జూలై 7, ప్రభాతవార్త :**
ఉత్తమ సమాజ నిర్మాణమే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యమని వ్యవస్థాపకుడు ఎన్.రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో నూతన కార్యవర్గాన్ని సభ్యులందరు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత ద్వారా ఎంతో మంది నిస్సహాయులకు చేయూత అందించామని, కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవలు చేసే విధంగా కార్యాచరణ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరు ఉత్తమ సమాజ నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన వైవీయూ రిటైర్డ్ ప్రిన్సిపల్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి స్వార్థ: లేకుండా కేవలం సమాజ శ్రేయస్సు కోసం, సమాజంలోని నిస్సహాయులకు అండగా నిలుస్తున్న మానవత సేవలు ప్రశంసనీయమని తెలిపారు.



## రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో ట్రిపుల్‌ఐటీ విద్యార్థుల ప్రతిభ

**వేంపల్లె, జూలై 7, ప్రభాతవార్త :**
వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని జట్టు మొత్తం 20 పతకాలను సాధించారు. 12 బంగారు, 4 రజత, 4 కాంస్య పతకాలు సాధించారు. జట్టు విజయం సాధించేందుకు ప్రేరణ, ప్రోత్సాహం అందించిన కళాశాల డైరెక్టరు ప్రొఫెసర్ ఎవిఎస్ కుమారస్వామి గుప్తా మద్దతు చాలా కీలకంగా నిలిచిందని విజేతలు తెలిపారు. ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు కలిసి సాధించిన ఈ విజయం మరింత మరపురాని అనుభవం అని, విద్యార్థుల శ్రమ, పట్టుదల, ప్రతిభకు ప్రశంసలు తెలియజేస్తూ వారు భవిష్యత్తులో మరింత గెలుపు సాధించాలని డైరెక్టరు ఆశించారు.



## తాగు, సాగునీటికే ప్రాధాన్యత



**గాలివీడు, జులై 7(ప్రభాతవార్త):**
రాయచోటి నియజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో తాగునీర, సాగునీటికే అధిక ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పూలికుంట గ్రామం చౌడేశ్వరిదేవి ఆలయ ప్రాంగణంలో టీడీపీ నాయకులు నాగార్జున కుమారుని కేశఖండన కార్యక్రమంలో పాల్గొని బాలుని ఆశీర్వదించి చౌడేశ్వరిదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చిన్న మధ్య తరహా కుంటలలో నీటినిల్వలకు ఎరువుల కుంటలు మరమ్మతులు చేపట్టుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు నవీన్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్‌రఫీ, యువగళం సభ్యులు సాయిప్రసాద్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోపూరి వెంకటరమణ, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, వెంకట్రామిరెడ్డి, రామాంజులరెడ్డి, టోపీవలీసాబ్, తెలుగు యువత నాయకులు వీరాంజనేయులు, శివశంకర్, పద్మనాభయ్య, రమేష్, అశోక్, పకీర్‌బాషా, మహమ్మద్, గోపాల్, దళిత నాయకులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలకు రక్షణ కల్పించాలి



**కడప వైద్యవిభాగం, జులై 7, ప్రభాతవార్త:**
దేశ ప్రజలకు రక్షణ కల్పించి మూక దాడులను వెంటనే ఖండించాలని సోషల్ డెమొక్రటిక్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాన్‌బాషా అన్నారు. ఆదివారం స్థానిక పాత కలెక్టరేట్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పౌరులపై దాడులను ఆపాలని దాడులకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలన్నారు. మత రాజకీయాలకు స్వస్తి పలకాలని దీనిపై కేంద్ర హోంమంత్రి చర్యలు తీసుకొని దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రధాని ఇటువంటి సంఘటనలపై నోరు విప్పాలని దేశ ప్రజలకు అండగా ఉండాలని కోరారు. పార్లమెంటులో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ నాయకుడైన రాహుల్ గాంధీ నోరు విప్పి జోక్యం చేసుకోవాలని తెలిపారు. అమాయకులపై దాడులు చేయడం వారిని దారుణంగా కొట్టడం హింసించడం సరైంది కాదని హెచ్చరించారు. దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే దేశవ్యాప్తంగా నిరసనలు ర్యాలీలు, రాస్తా రోకోలు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జహీరుద్దీన్, కార్యదర్శి జావిద్ అలీఖాన్ అసెంబ్లీ అధ్యక్షుడు అక్బర్ అలీఖాన్, ఉపాధ్యక్షుడు అబ్దుల్లా, అబ్దుల్ రహీం, సమీర్, ఇలియాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భావానికి 30 ఏళ్లు



**జమ్మలమడుగు, జులై 7, ప్రభాతవార్త:**
ధనికవర్గాల వల్ల.. దళిత వర్గాలు పొందిన అనేక అవమానాలు, ఆక్రందనల మధ్య ఉద్భవింఇన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భావానికి 30 సంవత్సరాలు పూర్తి కావడంతో దళిత వర్గాలు ప్రతి పల్లెన దళిత వాడల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు చేశారు. ఆదివారం మండల పరిదిలోని పెద్ద పసుపులలో అలాగే ఇతర గ్రామాల్లో దళిత వర్గాలు ఎమ్మార్పీఎస్ ఉద్యమ జాతీయ అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ 59వ జన్మదినాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కడప జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షులు పిచ్చికె బాబు నేతృత్వంలో పెద్ద పసుపులలోని 4 రోడ్ల కూడలిలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. వారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పిచ్చికె బాబు మాట్లాడుతూ ముందుగా దళిత జాతి చైతన్య గొంతుకగా ఉదయించిన మందకృష్ణ మాదిగకు 59వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఒక్క ఎస్సీ వర్గానికే కాక ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇతర వర్గాల చైతన్యానికి ఎంతగానో దండోరా భుజం వొడ్డిందని తెలిపారు. వృద్దులకు రూ.3 వేల నుంచి రూ.4వేల వరకు వికలాంగులకు రూ.3 వేల నుంచి రూ.6వేలు పింఛను పెంపునకు మందకృష్ణ మాదిగ కృషే కారణమన్నారు. అదే విధంగా ఎస్సీ అట్రాసిటీ కేసులను గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేసిన సందర్భంలో తిరిగి అట్రాసిటీ కేసులకు పూర్వవైభవాన్ని తెస్తూ దళితులకు మనోధైర్యాన్ని పెంచేలే కీషి చేశారని మంద కృష్ణ మాదిగను పిచ్చికె బాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఇన్‌ఛార్జి చిన్నయ్య, శంకర్, మారెన్న, సుబ్బరాయుడు, దుర్గన్న, చంద్ర, మల్లయ్య, నడిపి మల్లన్న, ఆంజనేయులు, చంద్ర, రామయ్య, దాసయ్య, ఇతర దళిత నాయకులు పాల్గొన్నారు.

# పటిష్టంగా, పారదర్శకంగా అమ్మకాలు చేపట్టాలి





**కడప, జూలై 7, ప్రభాతవార్త**
జిల్లాలో గుర్తించిన స్టాక్‌యార్డుల వద్ద రేపటి నుండి పటిష్టంగా, పారదర్శకంగా అమ్మకాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సిద్దవటం మండలం జ్యోతి గ్రామంలోని ఇసుక స్టాక్‌యార్డును రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఇసుక విధాన నిబంధనల ప్రకారం ఇసుక అమ్మకాలు జరపాలని అధికారులను ఆదేశించారు. ఇసుక నఅక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. జ్యోతి ఇసుక స్టాక్ యార్డును మూడు పాయింట్లుగా ఏర్పాటు చేసుకుని రేపటి నుంచి అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక స్టాక్‌యార్డు వద్ద మూడు షిఫ్ట్ విధానంలో మొదటి సిఫ్ట్ పంచాయతీ కార్యదర్శి, రెండో షిఫ్ట్ డిజిటల్ అసిస్టెంట్, మూడో షిఫ్ట్ వెల్ఫేర్ సెక్రటరీలతో పాటు పోలీస్ సిబ్బంది విధుల్లో ఉండాలన్నారు. ఇసుక స్టాక్ యార్డ్ పాయింట్ వద్ద టెంట్ ఏర్పాటు చేసుకుని పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఇసుక డిమాండును బట్టి అన్ని విధాలుగా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గుర్తించిన ఇసుక స్టాక్ యార్డుల వద్ద 24 గంటలు పర్యవేక్షణ ఉండేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జ్యోతి గ్రామంలోని గ్రామస్తులతో కలెక్టర్ ముచ్చటించారు. గ్రామంలోని సమసమ్యలపై అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, శానిటేషన్, క్లాప్‌మిత్ర వంటి అంశాలపై ఆరా తీశారు. గ్రామంలోని స్ట్రీట్‌లైట్లపై ఆరా తీసి పగటిపూట స్ట్రీట్ లైట్ వెలగకుండా చూసుకోవాలని సూచించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద ఎక్కువగా నీరు నిలిచి చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలపడంతో కలెక్టర్ వెంటనే స్పందించి పరిష్కార మార్గం చూపాలని డిజిటల్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మురుషావల్లి, పోలీసు అధికారులు, సర్పంచ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్త



రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
అన్నమయ్య జిల్లా
రాయచోటి కలెక్టరేట్, రాయచోటి అర్బన్, రాయచోటి క్రైం, బి.కొత్తకోట, గుర్రంకొండ, కలకడ, కురబలకోట, పెద్దమండెం, సుండుపల్లె, మంగంపేట, వాయల్పాడు, పెద్దతిప్పసముద్రం
కడప జిల్లా
కడప కలెక్టరేట్, కడప అర్బన్, వల్లూరు, చెన్నూరు, కాశినాయన, జమ్మలమడుగు అర్బన్, మైలవరం, యర్రగుంట్ల
మీ పూర్తి బయోడేటాతో 8వ తేది సోమవారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు
వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086